# అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ) పనులకు సంబంధించిన రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్

## కార్యనిర్వాహక సారాంశం

1. జూన్ 2014లో, భారత పార్లమెంటు ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం (2014) అనుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అనే రెండు కొత్త రాష్ట్రాలుగా విభజించారు. ఈ విభజన అనంతరం ఏర్పడిన నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించేందుకు ప్రభుత్వం ఏర్పాటవ్వగా..రాష్ట్రంలో కొత్త పరిపాలన కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు అమరావతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధానిగా నిర్ధారించింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు విజయవాడ, గుంటూరు ప్రాంతాల మధ్య కృష్ణా నది ఒడ్డున ఉన్న ప్రాంతాన్ని రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించింది.
2. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి చట్టం-2014 అమలులోకి రావడంతో రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(CRDA) ఏర్పాటైంది. ఈ సంస్థకు అమరావతి రాజధాని నగర నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ప్రతిపాదిత రాజధాని నగరం 217.23 చ.కి.మీ విస్తీర్ణంలో నిర్మించేలా విస్తృత ప్రణాళికను CRDA రూపొందించింది. ఈ యొక్క రాజధాని ప్రాంతం మొత్తంగా గుంటూరు జిల్లాలోని తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని 24 రెవిన్యూ గ్రామాలను[1] కలిగి ఉంటుంది.
3. 2019 తర్వాత ఏర్పడిన ప్రభుత్వ విధానాలలో మార్పు కారణంగా రాజధాని నగర అభివృద్ధి ఆలస్యమైంది. 2024 జూన్‌లో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం, కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాజధాని నగరాన్ని అభివృద్ధి చేయడానికి వేగంగా చర్యలు ప్రారంభించింది.
4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్(ACCDP)ను రూపొందించింది. ఈ ప్రాజెక్టు లక్ష్యం 2050 నాటికి 3.5 మిలియన్ల జనాభా నివసించేలా రాజధాని అమరావతి నగరాన్ని అత్యాధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేయడం. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో అమలు చేయాలని నిర్ణయించబడింది. దీనికి మొత్తం $6.3 బిలియన్లు వ్యయం అవుతుందని అంచనా వేయబడింది. ఇందులో ఫేజ్-1(2025-2029)లో మొత్తం $3.64 బిలియన్ల పెట్టుబడితో ఐదేళ్ల పాటు అమలు చేయాలని ప్రణాళిక రూపొందించబడింది. దీనిని మొత్తం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమం కింద అమలు చేసేలా ప్రణాళిక సిద్ధం చేయబడింది.
   దీని కార్యాచరణ మూడు ప్రధాన భాగాలుగా విభజించబడింది:

[1] అమరావతి నగర పరిధిలో 24 గ్రామాలు, ఒక మునిసిపాలిటీలోని కొంత భాగం, 4 చిన్న పల్లెలు కలిపి మొత్తం 29 నివాస ప్రాంతాలు ఉన్నాయి. ఈ డాక్యుమెంట్‌లో వీటిని "25 గ్రామాలు"గా సూచించబడటం జరుగుతుంది.

(i). అమరావతి ప్రభుత్వ సముదాయం అభివృద్ధి(అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్): ₹10,171 కోట్లు ($1.2 బిలియన్లు) పెట్టుబడితో రాష్ట్ర రాజధానిలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు, పరిపాలనా సేవలు ఏర్పాటు కోసం భవనాల నిర్మాణం (ii). నగరానికి మౌలిక సదుపాయాల నిర్మాణం: రాజధాని నగరంలో ప్రాథమిక సేవలు అందించేందుకు ₹8,845 కోట్లు($1.1 బిలియన్లు) పెట్టుబడితో పనులు చేపట్టడం (iii). ప్రాధాన్య ప్రాంతాల్లో శాశ్వత మౌలిక సదుపాయాల అభివృద్ధి: అమరావతి నగరంలో పౌరసదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ₹10,949 కోట్లు ($1.3 బిలియన్లు) పెట్టుబడితో మౌలిక సదుపాయాల అభివృద్ధి. ఏపీసిఆర్డీఏ ఈ ప్రాజెక్ట్ కొరకు అంతర్జాతీయ సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థల నుంచి సహాయాన్ని కోరింది.

5. ACCDP ప్రాజెక్టులో భాగంగా, ప్రోగ్రామ్ ఫర్ రిజల్ట్స్(P for R) కింద ప్రపంచ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్(రిజల్ట్స్-బేస్డ్ లెండింగ్- RBL ప్రోగ్రామ్ కింద) చెరొక JPY(జపనీస్ యెన్‌లు) 121,972,000,000 నిధుల సహాయాన్ని అమరావతి నిర్మాణం కోసం అందిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులతో కలసి ఈ ప్రాజెక్ట్ మొత్తం $1.785 బిలియన్ల పెట్టుబడితో అమలు చేయబడుతోంది. అదేవిధంగా భారత ప్రభుత్వం, ఇతర బహుపాక్షిక ఆర్థిక సంస్థల నుంచి మరిన్ని నిధులు పొందేందుకు చేస్తున్నటువంటి ప్రయత్నాలు తుదిదశకు చేరుకున్నాయి.
6. అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టు యొక్క దశ -1కు ప్రపంచ బ్యాంకు (WB), ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB) సహకారం అందిస్తున్నాయి. అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(AIUDP) కొరకు ప్రపంచ బ్యాంకు, అమరావతి ఇన్‌క్లూజివ్ అండ్ సస్టైనబుల్ క్యాపిటల్ సిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(AISCCDP)లకు ఏడీబీ బ్యాంక్ సహకరిస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని మొత్తంగా ఏఐయూడీపీ అని పిలుస్తారు. AIUDP కింద దృష్టి సారించే ప్రధాన అంశాలు ఏమిటంటే..

   (ఎ) బలోపేతం చేయబడిన పాలన మరియు ఫైనాన్సింగ్ ఫ్రేమ్‌వర్క్

   (బి) సమగ్ర సామాజిక ఆర్థికవృద్ధి మరియు సమాజాభివృద్ధి

   (సి) స్థితిస్థాపకతో కూడిన మౌలిక సదుపాయాలు మరియు సుస్థిర పౌరసేవలు అందించుట

## రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్

7. పునరావాస విధాన రూపకల్పన- రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF)ను[2] అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టు(ACCDP) కింద చేపట్టిన అన్ని చర్యలకు వర్తించే విధంగా రూపొందించి, APCRDA అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించారు. ఇందులో పునరావాస ప్రణాళికల సిద్ధాంతాలు, లక్ష్యాలు, అమలు చేసే విధానం వివరించబడింది. రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ అనేది సమాజంపై ఏర్పడే ప్రతికూల ఆర్థిక, సామాజిక ప్రభావాలను తగ్గించే కార్యచరణను సూచిస్తుంది. అలాగే, ప్రజలతో సంప్రదింపులు, జనగణన, ఆర్థిక, సామాజిక సర్వేల నిర్వహణ, సంబంధిత ప్రణాళికల రూపకల్పన, అమలు కోసం అనుసరించాల్సిన ప్రక్రియను వివరిస్తుంది. రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ పూర్తి వివరాలను ఈ లింక్‌లో చూడవచ్చు: [https://crda.ap.gov.in/apcrdav2/views/home.aspx]

---

## అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ) పనులకు సంబంధించిన రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్

8. ఈ రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్(RAP) "ఏజీసీ కాంప్లెక్స్" నిర్మాణానికి సంబంధించిన ప్రతికూల ప్రభావాలు, ఉపశమన చర్యలను కవర్ చేయడానికి రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF)లోని మార్గదర్శకాలకు అనుగుణంగా తయారుచేయబడింది. ఈ ఉప కార్యక్రమం ఏజీసీ ఇన్‌ఫ్రా, హైకోర్టు, జీఏడీ టవర్, టవర్ 1& 2, టవర్ 3 & 4 అసెంబ్లీ. AGC కాంప్లెక్స్ అనే 6 ప్యాకేజీలను కలిగి ఉంటుంది. ఈ యొక్క ఏజీసీ కాంప్లెక్స్ అమరావతి రాజధానిలో పరిపాలనకు అవసరమైన భవనాల సముదాయాలను కలిగి ఉంటుంది.
9. ఈ యొక్క పునరావాస కార్యాచరణ ప్రణాళికల(RAP) కింద ఏజీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన భూమి..భూ నిర్వహణ పద్ధతుల సమ్మేళనాన్ని ఉపయోగించి సేకరించబడుతుంది, వీటిలో (i)ల్యాండ్ పూలింగ్ స్కీమ్, దీనిలో భూ యజమానులు వారి భూమిని ప్రభుత్వానికి అందజేస్తారు. అందుకు ప్రతిఫలంగా రాజధాని అమరావతి ప్రాంతంలో వారికి అభివృద్ధి చెందిన రిటర్నబుల్ ప్లాట్ ఇవ్వబడుతుంది. ఈ యొక్క ప్లాట్ వారు ప్రభుత్వానికి ఇచ్చిన భూమితో పోలిస్తే ఎక్కువ విలువ కలిగి ఉంటుంది. అలాగే వీరికి కౌలు కూడా చెల్లించబడుతుంది. వీరికి మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు పింఛన్ల పంపిణీ చేయాడబడంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. (ii) నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీ[3], ఇది కేవలం గ్రామాల పరిధిలోని భూములు, ఆస్తులపై వర్తిస్తుంది, ఇందులో ప్రభుత్వం, భూ యజమానులకు భవిష్యత్తులో చెల్లించబడే పరిహారం ప్యాకేజీని సరిపోల్చి

---

[2] బహుపాక్షిక సంస్థలు, భారత ప్రభుత్వ సహాయంతో నిధులు అందించబడే ప్రాజెక్ట్ కార్యకలాపాలు, భూముల అవసరాలు, అదేవిధంగా అనివార్యంగా సంభవించే పునరావాస ప్రభావాలు మొత్తం ప్రాజెక్ట్ కోసం తయారు చేయబడిన రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF)లో ప్రకటించబడ్డాయి.

[3] G.O.Ms.No.153, తేదీ: 19-04-2017

APCRDA చట్టం 2014 సెక్షన్ 124 ప్రకారం నిర్ణయిస్తారు. (iii)LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) చట్టం 2013, దీనిలో భూమిని తీసుకున్నందుకుగాను దానికి సంబంధించిన పరిహారం(బదిలీ విలువ, జీవనోపాధికి అందించే సహకారం) అందించబడుతుంది.

**అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ సముదాయం కోసం భూమి అవసరముల వివరాలు మరియు రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్ (RAP) వివరాలు**

10. ఏజీసీ సముదాయం కోసం మొత్తం అవసరమైన భూమి 59.887 ఎకరాలు కాగా ఇందులో 0.899 ఎకరాలు మాత్రమే ల్యాండ్ పూలింగ్ పథకంలో సేకరించడం (ఏపీ రాజధాని నగరం ల్యాండ్ పూలింగ్ పథకం– రూపకల్పన, అమలు నియమాలు, 2015 ప్రకారం) జరుగుతుందని అంచనా వేయబడింది. కాబట్టి ఈ రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్(RAP)లో ప్రోగ్రామ్ ప్రభావిత వ్యక్తులుగా(PAPs) ఇద్దరు మాత్రమే చేర్చబడ్డారు.
11. ఏజీసీ భవనాల సముదాయం కోసం అవసరమైన మిగిలిన భూమి ఇప్పటికే సిఆర్డిఏ ఆధీనంలో ఉంది. ల్యాండ్ పూలింగ్ పథకం- LPS ద్వారా(151 మంది రైతుల నుండి 56.5040 ఎకరాలు), ప్రభుత్వ భూమి (2.484 ఎకరాలు)ని దీనికై సమీకరించారు.
12. ఏజీసీ భవనాల సముదాయం కోసం అవసరమైన మిగిలిన భూమి, ఈ పనుల నిర్మాణం కారణంగా ప్రభావితమయ్యే భూమి యజమానుల ప్రోగ్రామ్ ప్రభావిత వ్యక్తుల(PAPs) సంఖ్యను పరిగణనలోకి తీసుకుని ఈ పునరావాస కార్యాచరణ ప్రణాళిక(RAP) సిద్ధం చేయబడింది.
క్రింది పట్టికలో పూర్తి వివరాలు సారాంశంగా ఇవ్వబడ్డాయి.

| **భూ సమీకరణ స్వభావం** | **ప్రభావిత వ్యక్తులు(PAPs) సంఖ్య** | **అవసరమైన భూమి (ఎకరాలలో)** |
|---|---|---|
| ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించాల్సిన భూమి[4] | 2 | 0.899 |
| నెగిషియేటెడ్ సెటిల్‌మెంట్స్ | 0 | 0 |
| మొత్తం | 2 | 2 |
| **పట్టిక 1: ఏజీసి పనుల నిమిత్తం సమీకరించాల్సిన భూమి** | | |

## భూమిలేని కుటుంబాలు

13. జూలై 15, 2018లోపు పింఛన్ కోసం నమోదు చేసుకున్న భూమిలేని కుటుంబాలను ఈ ప్రాజెక్ట్‌లో ప్రాజెక్ట్ ప్రభావిత వ్యక్తులు(PAPs)గా సిఆర్డిఏ పరిగణించింది. ఈ ప్రాజెక్ట్ అమలులో భాగంగా జీవనోపాధి పునరుద్ధరణ చర్యల కోసం పింఛన్, ఇతర జీవనోపాధి సంబంధిత ప్రయోజనాల లబ్ధిని అందించే కార్యక్రమాలు మానిటర్ చేయబడుతున్నాయి. అదేవిధంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతూనే

[4] ఇద్దరు రైతులు పట్టా భూమి కలిగిన యజమానులు, వీరి భూమిని సమీకరించాల్సి ఉంది.

ఉంటాయి. దీనికి అదనంగా 2018 నుండి చేపట్టిన చర్యలు, ప్రాజెక్ట్ ప్రభావిత వ్యక్తుల(PAPs)లో భూమిలేని వారి కోసం జీవనోపాధి పునరుద్ధరణ చర్యలను వివరించే ప్రత్యేక పునరావాస కార్యాచరణ ప్రణాళిక(RAP) సిద్ధం చేయబడుతోంది.

**పునరావాస కార్యాచరణ ప్రణాళిక(RAP)**

14. ప్రస్తుత పునరావాస కార్యాచరణ ప్రణాళిక(RAP) రెండు ప్రభావిత కుటుంబాలకు (PAPs) సంబంధించిన ప్రభావాలకు అనుగుణంగా రూపొందించబడింది. వీరి భూమి/కట్టడాలను ఏజీసి కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం సేకరించబడుతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రపంచ బ్యాంకు- ఆసియా అభివృద్ధి బ్యాంక్ ద్వారా ఏఐయూడీపీ(AIUDP)కింద నిధులు పొందుతోంది. ఈ RAPలో ఈ కుటుంబాల యొక్క సామాజిక ఆర్థిక పరిస్థితి వివరాలు సేకరించబ డ్డాయి. అయితే, రాజధాని ప్రాంతంలోని కుటుంబాల కోసం ఒక ప్రత్యేక సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించబడుతుంది. ఇది 2015లో చేసిన సర్వేకు కొనసాగింపుగా ఉంటుంది, తద్వారా వారి ఆర్థిక స్థితిని నిరంతరం అంచనా వేసేందుకు వీలు కలుగుతుంది.

15. ఇందులో సిఆర్డిఏ/రాష్ట్ర ప్రభుత్వంలోని అధికారుల భాధ్యతలు, సంస్థాగతంగా పునరావాస ప్రణాళిక అమలు ఏర్పాట్లు పొందుపరిచారు. అలాగే, ప్రతి ప్రభావిత కుటుంబానికి అందుబాటులో ఉండే అర్జీల పరిష్కార విధానం(GRM), పౌరుల సలహా కమిటీ(సిటిజన్ అడ్వైజరీ కమిటీ), ప్రాజెక్టు అమలు సమయంలో జరగబోయే సంప్రదింపుల విధానం, జీవనోపాధికి అందించే సహకారం, బలహీన వర్గాలకు అందించే సాయం, పరిహారం చెల్లింపు ధృవీకరణ, పునరావాసం & పునర్వ్యవస్థీకరణ(R&R) సహాయం, బడ్జెట్, టైమ్‌టేబుల్, మానిటరింగ్ వ్యవస్థలతో పాటు మూల్యాంకన ఏర్పాట్ల వివరాలు ఉన్నాయి.

16. ఏజీసి కాంప్లెక్స్‌కు సంబంధించిన పునరావాస కార్యాచరణ ప్రణాళిక(RAP) బడ్జెట్ రూ. 3.81 లక్షలుగా అంచనా వేయబడింది. ఇందులో పరిహారం, వార్షిక కౌలు(యాన్యుటీ) మొదలైనవి ఉన్నాయి. అంతేకాకుండా, వీరిలో అర్హత కలిగిన వారికి రిటర్నబుల్ ప్లాట్లను కూడా ఇవ్వడం జరుగుతుంది.

---